విద్యార్థుల ప్రతిభ వెలికితీయాలి

చీరాల అర్బన్: విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికి తీసేందుకు విజ్ఞాన భారతి, భారతీయ విజ్ఞాన్ మండలి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. బుధవారం వేటపాలెం మండలం కొత్తపేటలోని జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. భారతీయ విజ్ఞాన మండలి, ఏపీ శాస్త్రసాంకేతిక మండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం అద్దంకి జెడ్పీ హైస్కూల్ నిలిచింది. ద్వితీయ స్థానంలో చీరాల ఏపీ మోడల్ స్కూల్ నిలిచింది. పోస్టర్ల ప్రదర్శన విభాగంలో సాధారణ కేటగిరీలో మక్కెనవారి పాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సయ్యద్ సఫియా ప్రథమ స్థానం, బూదవాడ జెడ్పీ హైస్కూల్, సైన్స్‌కి భారతీయుల సేవ అనే విభాగంలో ప్రథమ స్థానంలో బూదవాడ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి భవనం దివ్య, ద్వితీయ స్థానంలో గుళ్ళాపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.లేఖనానాయుడు నిలిచారు. డీవైఈఓ ఆర్.శ్రీనివాసరావు, విజ్ఞాన భారతి ప్రతినిధి అవ్వారు శ్రీనివాసరావు, హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి సాధిక్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ అకడమిక్ కో ఆర్డినేటర్ ఎ. శ్రీనివాస రావు, జిల్లా కౌశల్ సమన్వయకర్త పవని భానుచంద్రమూర్తి, వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భద్రత



చీరాల: ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే బలరాం, మున్సిపల్ చైర్మన్ జంజనం

చీరాల: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య ఖర్చులు రూ.25 లక్షలకు పెంచడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని 7వార్డు సచివాలయంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద, మధ్య తరగతి ప్రజల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్రం ఏపీ మాత్రమే అన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, టూటౌన్ సీఐ జి.సోమశేఖర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యాతం మధుకర్, పార్టీ నాయకులు సురేష్, యాతం సునీల్, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య మిత్రలు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

చీరాల: మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయించాలని, చీరాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడంలో కృషి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచించారు. బుధవారం పట్టణంలోని 31 వార్డు, మున్సిపల్ పార్కు, ఎన్‌ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వెనుక జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బలరాం పరిశీలించారు. మున్సిపల్ హైస్కూల్ వెనుక ఉన్న పిల్లల పార్కులో ఉన్న ఆట వస్తువులు, స్విమ్మింగ్ పూల్, ఇతర ఆహ్లాదకర ప్రాంతాల నిర్మాణాలు, నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. 31 వార్డుల్లో చేస్తున్న అభివృద్ధి పనులను కొద్ది రోజుల్లో పూర్తి చేయాలని డీఈ ఐసయ్యకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించే పార్కుల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు కోండ్రు బాబ్జి, మున్సిపల్ కౌన్సిలర్లు పాత్తూరి సుబ్బయ్య, జి.ఎబినేజర్, ఏఈ కె.రవి, పార్టీ నాయకులు ఎస్.అనీల్, ఎం.సుబ్బారావు, సీహెచ్.శ్రీనివాసరావు, రత్నం, భూషణం తదితరులున్నారు.

నేడు సీఎం జన్మదిన వేడుకలు

అద్దంకి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఉదయం 9.30 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో గురువారం నిర్వహించనున్నారు. నియోజకవర్గ వైస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి హాజరు కానున్నారు. కేక్ కటింగ్, రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వైద్యశాలలో పండ్లు పంపిణీ చేస్తారు. 10.40 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణ, మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తారు.

మార్టూరు: ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం మార్టూరులో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

అద్దంకి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య బుధవారం తెలిపారు. దీనిలో భాగంగా కేక్ కటింగ్, సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

బల్లికురవ: సర్వమానవాళికి క్రీస్తు ప్రవచనాలు అనుసరణీయమని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య మాట్లాడుతూ పాపులను రక్షించేందుకే ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారన్నారు. ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య, ఎంఈవో కె.రమేష్‌బాబు, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. సరళకుమారి, పీఆర్ ఏఈ జి. హనుమంతరావు, బల్లికురవ ఎంపీటీసీ టి. రాహేలు, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఇంకొల్లులో సెమీ క్రిస్మస్

ఇంకొల్లు (చినగంజాం): సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కార్యాలయ ప్రతినిధులు తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశ్రీ పేదలకు వరం

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు దేవుడు జగనన్న ద్వారా అందించిన గొప్ప వరమని జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంచేడు-2 గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు బ్రోచర్‌లను పంపిణీ చేశారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోరంట్ల సురేష్‌బాబు, పర్యవేక్షకులు డి. శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌పీ శాంతి ప్రియ పాల్గొన్నారు.

సముద్రతీరంలో గుర్తు తెలియని మృతదేహం

వేటపాలెం: మండల పరిధిలోని పొట్టిసుబ్బయ్యపాలెం దగ్గరలో సముద్ర తీరానికి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం కొట్టుకొచ్చింది. మృతుడు నల్ల ప్యాంట్ ధరించి ఉన్నాడు. స్థానిక మత్స్యకారులు ఎస్సై జి. సురేష్‌కి సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

అసత్య ప్రచారాలు తిప్పి కొట్టండి



సోషల్ మీడియా బృంద సభ్యులతో మాట్లాడుతున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): సోషల్ మీడియా వేదికగా టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా బృంద సభ్యులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడక ముందు రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందో ఫొటోలతో సహా వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఐ ప్యాక్ సోషల్ మీడియా కన్వీనర్ సిద్దార్థ ఇతర సోషల్ మీడియా సభ్యులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. పర్చూరు సోషల్ మీడియా కన్వీనర్ బట్టు అనిల్ కుమార్, సహ కన్వీనర్ వంశీకృష్ణ, చందు, చలమారెడ్డి, మండల కన్వీనర్‌లు దాలిపర్తి రవి, రావూరి పూర్ణ, ఎర్రం సుబ్బారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేష్, నాయకులు గాదె సురేష్ మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, గోరంట్ల శివకుమారి, కొట్టే ప్రభుదాసు పాల్గొన్నారు.

దాతల సహకారం సద్వినియోగం చేసుకోండి

చీరాల రూరల్: దాతల సాయాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. న్యాయవాది ఇమ్మడిశెట్టి గోపాల కృష్ణమూర్తి తన తండ్రి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం కోర్టు ప్రాంగణంలో కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండు సిమెంట్ బెంచ్‌లను సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహాన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్ చేతులు మీదుగా గురువారం ఆవిష్కరించారు. న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షురాలు పి.వి. విజయలక్ష్మి, న్యాయవాదులు ఇమ్మడిశెట్టి గోపాల కృష్ణమూర్తి, బండారుపల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీ డ్రా విజేతలకు బహుమతులు

చీరాల అర్బన్: ఏపీఎస్‌ఆర్టీసీ సంస్థ నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన ఇద్దరికి ఆర్టీసీ చీరాల డిపో మేనేజర్ జె.శ్యామల బహుమతులు అందించారు. చీరాల నుంచి ఇంకొల్లు రూట్‌లో బుధవారం నిర్వహించిన డ్రాలో స్వర్ణ గ్రామానికి చెందిన శెట్టి అనిల్‌కుమార్, ఇంకొల్లుకు చెందిన జి.భ్రమరాంబలకు మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్‌లోని శ్రీలక్ష్మీ శిల్క్స్ వారు విజేతలకు బహుమతులు అందించారు. ఈనెల రెండు సార్లు లక్కీడ్రా తీయనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

అద్దంకి రూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఎంపీపీ అవిశెన జ్యోతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో దేవసేనకుమారి అధ్యక్షత నిర్వహించారు. వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఎంఈవో గంగాధర్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ

బల్లికురవ: ప్రభుత్వం విద్యాబోధనలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎంఈవో -2 కె. రమేష్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో 8 వతరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. బల్లికురవ, కొమ్మినేనివారిపాలెం, వైదన, కొప్పరపాడు, కొణిదెన, ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 270 మంది విద్యార్థులకు గురువారం పంపిణీ చేయాలని రమేష్‌బాబు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రరెడ్డి జన్మదినం సందర్భంగా ట్యాబ్‌లపై అవగాహన కల్పించాలన్నారు.

గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు

నెంబర్. 01/E4/2023 **పత్రికా ప్రకటన** తేదీ: 20.12.2023

వైద్య విద్య సంచాలకులు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క పరిపాలనా నియంత్రణలో గుంటూరు వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, గుంటూరు నందు కాంట్రాక్ట్ / అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల నియామకం కొరకు ఉమ్మడి జిల్లా ఎంపిక కమిటీ, గుంటూరు ద్వారా ఉమ్మడి ప్రకటన విడుదల చేయడమైనది. వివరాల కోసం దయచేసి ఈ వెబ్ సైట్స్ ను సందర్శించండి.
http://gunturmedicalcollege.edu.in/ https://guntur.ap.gov.in
దరఖాస్తులు స్వీకరించబడు తేదీ: 21-12-2023 నుండి 30-12-2023 వరకు
డాక్టర్.T.T.K. రెడ్డి, ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు.

సినీ హీరో అభిరాం ప్రత్యేక పూజలు



కారంచేడులో ప్రత్యేక పూజల్లో హీరో అభిరామ్

కారంచేడు: సినీ హీరో దగ్గుబాటి అభిరాం బుధవారం కారంచేడులో సందడి చేశారు. గ్రామానికి చెందిన మూవీ మొఘల్, సినీ నిర్మాత డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు మనుమడు, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు కుమారుడు, సినీ హీరో దగ్గుబాటి రానా తమ్ముడు. అభిరాం గ్రామంలోని రెండు చెరువుల మధ్య ఉన్న కట్టమల్లేశ్వరస్వామి, అయ్యప్ప స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ఆయనకు శ్రీలంకలో వివాహం అయింది. ఆయనను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు వచ్చారు.

పర్చూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

పర్చూరు (చినగంజాం): బాపట్ల జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పర్చూరు నియోజక వర్గ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం స్థానిక రోటరీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ఆరు మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్టు సభ్యులు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మార్టూరు మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నల్లపనేని వెంకట రామారావు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా షేక్ అమీన్ బాషా, పల్లపోలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా దండా రామకృష్ణ, కార్యదర్శులుగా అన్నంబొట్ల మోహనకృష్ణ, కట్టమూడి ధనుంజయ్, ట్రెజరర్‌గా గుమ్మడి హనుమంతరావు, కార్యవర్గ సభ్యులుగా షేక్ ఫరీద్,పుట్టా అయ్యన్నబాబు, కుక్కల శివారెడ్డి, యడ్లపల్లి శామ్యూల్, బొల్లాపల్లి బెన్నిబాబు, తాళ్ళూరి అనిల్ కుమార్, ప్రత్యేక సలహాదారుగా షేక్ సుభాని, పనకల భాస్కర రావు, గోళ్ళమూడి జాన్ సుందర రావు, రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


జననాయకునికి
జన్మదిన శుభాకాంక్షలు
అన్నదాతకు తోడుగా... ఆడపడుచులకు అండగా...
యువతకు అన్నగా.. పిల్లలకు మేనమామగా..
అవ్వాతాతలకు మనుమడిగా
జనం మెచ్చేలా సంక్షేమాభివృద్ధి పాలనచేస్తున్న
రాష్ట్ర ప్రజల సేవకుడు మా ప్రియతమ నేత
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మా నమ్మకం నువ్వే జగన్
వైయస్ఆర్ కాంగ్రెస్
పాణెం హనిమిరెడ్డి
అద్దంకి నియోజకవర్గ YSRCP ఇన్‌చార్జ్